## రాజకీయాలకతీతంగా ఆసిఫాబాద్ అభివృద్ధి





# ప్రజాపక్షం జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

సోమవారం | 01 జులై, 2024 | పేజీలు : 05


# నల్లనేలపై ఎర్రని సూర్యుడు

### కార్మికుల హక్కుల కోసం నిరంతర పోరాట యోధుడు: భాస్కర్ రావు




**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** నల్ల నేలపై ఎర్రని సూర్యుడు భాస్కర్ రావు అని, కార్మికుల హక్కుల కోసం నిరంతర పోరాట యోధుడని, కార్మికుల సంక్షేమం కోసం పరితపించిన మహానేత భాస్కర్ రావు అని పలువురు ఏఐటి యుసి, సిపిఐ నాయకులు కొనియాడారు. ఆదివారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్లో దివంగత ఏఐటియుసి నేత అమరజీవి కామ్రేడ్ మాదిరెడ్డి భాస్కర్ రావు 33 వ వర్ధంతి సందర్భంగా జరిగిన సభలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, సిపిఐ నగర కార్యదర్శి కే.కనకరాజు లు పాల్గొని మాట్లాడుతూ గోదావరిఖని ప్రాంతంలో సింగరేణి బొగ్గు గనులు ఏర్పడిన తర్వాత కార్మిక వర్గానికి సేవ చేయడానికి 1963 లో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు గా ఉన్న బి.విటల్ రావు భాస్కర్ రావు ను కొత్తగూడెం నుంచి ఒక టైపు మిషన్ ఇచ్చి గోదావరిఖని కి పంపించడం జరిగిందని, భాస్కర్ రావు గోదావరిఖని రాంనగర్ లో ఒక గుడిసెలో నివాసం ఉంటూ, సూపర్ బజార్ దగ్గర లో యూనియన్ ఆఫీసు ను ఏర్పాటు చేసి, కార్మికుల సమస్యల పరిష్కారానికి, వారి సంక్షేమం కోసం కృషి చేస్తూ సేవలందించిన మహానేత భాస్కర్ రావు అని వారు కొనియాడారు. ఎన్నో ఒడిదుడుకులను అధిగమించి ఏఐటియుసి ని, సిపిఐ పార్టీ ని బలోపేతం చేసి ఎంతో మంది నాయకుల ను తయారు చేశాడని వారు పేర్కొన్నారు. గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతానికి మొదటి తరం నేత అమరజీవి భాస్కర్ రావు అని వారు పేర్కొన్నారు.

ఆనాడు గోదావరిఖని లో కార్మికులు ఉండె బస్తీలకు పేర్లు పెట్టి, కార్మికుల కుటుంబాలకు విద్యా, వైద్యం, రోడ్లు , త్రాగు నీటి వసతి, విద్యుత్ తదితర సౌకర్యాలను ఏర్పాటు కోసం సింగరేణి యాజమాన్యం తో మాట్లాడి ఏర్పాటు చేయించిన ఘనత భాస్కర్ రావు కె దక్కుతుందని వారు పేర్కొన్నారు. ఏఐటి యుసి లో చురుకుగా పని చేస్తున్న భాస్కర్ రావు ను ఓర్వలేక కొంత మంది దుర్మార్గులు ప్రజా సేవ పేరుతో ఆయనను హత్య చేశారని, ఆయన మరణించిన అతని ఆశయ సాధన కోసం గత ముప్పై మూడు సంవత్సరాలు గా కార్మిక వర్గానికి ఆయన పేరుతో భాస్కర్ రావు భవన్ నిర్మించుకొని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ గా సేవలు అందించడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. ఆయన ఆశయ సాధన కోసం కార్మిక వర్గం ఐక్యంగా ఉండి కార్మికుల హక్కుల కోసం, సంస్థ రక్షణ కోసం కృషి చేస్తూ ఏఐటియుసి, సిపిఐ ని బలోపేతం చేయాలని వారు కోరారు. సభకు ముందు జి.ఎం.ఆఫీస్ చౌరస్తా వద్ద ఉన్న భాస్కర్ రావు విగ్రహానికి, భాస్కర్ రావు భవన్లో జరిగిన వర్ధంతి సభ లో ఆయన చిత్ర పటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఐ, ఏఐటియుసి నాయకులు వేల్పుల నారాయణ, ఎం.శేష్ కుమార్, ఎం.శ్రీ దర్, బి.కనకయ్య, మద్దెల దినేష్ , ఆఫీస్ కార్యదర్శి తొడుపు నూరి రమేష్ కుమార్ తో పాటు ఆయా గనుల పిట్ కార్యదర్శులు పాల్గొనగా, ప్రజా నాట్య మండలి కళాకారులు ఎజ్జ రాజయ్య, చీకటి అంజయ్య, వై.లెనిన్, రొంటాల లింగయ్య, సదా మల్లేశ్ తో పాటు కళాకారులు దయానర్సింగ్, కొప్పుల రాజనర్సు లు స్మృతి గీతాలు ఆలపించారు.

### విద్యాభ్యాసనతో ఉన్నత స్థానాలలో నిలిచి

# సమాజానికి ఉపయోగపడాలి



రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)

**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ ప్రతినిధి :** విద్యార్థులు గొప్ప లక్ష్యాలను ఎంచుకొని విద్యాభ్యాసనతో ఉన్నత స్థానాలలో నిలిచి సమాజానికి ఉపయోగపడేలా ఎదగాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. ఆదివారం జిల్లాలోని రెబ్బెన మండలం గంగాపూర్ కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం అదనపు తరగతి గదులను జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) దాసరి వేణు లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి మాట్లాడుతూ విద్యార్థులు గొప్ప లక్ష్యాలను ఎంచుకొని విద్యాభ్యాసనతో సాధించి సమాజానికి ఉపయోగపడేలా ఎదగాలని అన్నారు. పిల్లల భవిష్యత్తు కోసం పాఠశాల ఉపాధ్యాయ బృందం పై ఉన్న నమ్మకంతో వారి తల్లి దండ్రులు పిల్లలను పాఠశాలలకు పంపిస్తున్నారని, వారి నమ్మకాన్ని కాపాడుకోవలసిన బాధ్యత మనకి ఉందని, వర్షాకాలం కావడంతో విష పురుగులు, విష జ్వరాల బారిన పడకుండా కంటికి రెప్పలా పిల్లలను కాపాడుకోవాలని అన్నారు. రేపటి తరాలు సన్మార్గంలో నడిచేలా తీర్చిదిద్దే ఉపాధ్యాయ వృత్తి ఎంతో బాధ్యత కలిగిన వృత్తి అని, పాఠశాలలకు వచ్చే పిల్లలకు పాఠ్యాంశాలతో పాటు సమాజంపై అవగాహన కల్పించాలని అన్నారు. నేటి పోటీ ప్రపంచంలో సమాజంతో పోటీ పడేలా పిల్లలను తయారు చేయాలని, ఉపాధ్యాయులు తాము ప్రతినిత్యం నేర్చుకుంటూ విద్యార్థులకు నేర్పించాలని అన్నారు. విద్యార్థిని, విద్యార్థులు విద్యతో పాటు క్రీడా ఇతర అన్ని రంగాలలో రాణించేలా వారిని సిద్ధం చేయాలని, విద్యార్థుల అనుమానాలను నివృత్తి చేస్తూ ఏకాగ్రతతో చదువుకునేలా తర్ఫీదు ఇవ్వాలని అన్నారు. నేటి పోటీ పరీక్షలలో ఒక్క మార్కు తేడాతో మన ర్యాంక్ ఎంతో దూరానికి వెళుతుందని, ఇష్టంతో, పట్టుదలతో చదువుకుని ఉన్నత స్థానాలకు ఎదిగేలా కృషి చేయాలని తెలిపారు. పాఠశాల ఆవరణలో పరిశుభ్రతతో పాటు మొక్కలతో పచ్చదనాన్ని పెంపొందించి ఆహ్లాదకర వాతావరణంలో విద్యను అందించేలా కృషి చేయాలని తెలిపారు. విద్యార్థులు కనీసం ఒక మొక్కను దత్తత తీసుకొని సంరక్షించాలని, మొక్కల ఎదుగుదలను గమనిస్తూ తమ జీవితంలో ప్రతిరోజు అభివృద్ధి చెందేలా ఆలోచించాలని తెలిపారు. చెట్లు ప్రాణవాయువును అందించి ఏ విధంగా సమాజానికి ఉపయోగపడుతున్నాయో, అదే విధంగా విద్యనభ్యసించి ఉన్నత స్థానాలలో నిలిచి సమాజానికి ఉపయోగపడేలా అభివృద్ధి చెందాలని అన్నారు. ఉన్నతమైన లక్ష్యాలను ఎంచుకుని సాధించేలా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# మహిళలు స్వశక్తితో ఎదగాలి:ఎమ్మెల్యే



**ప్రజాపక్షం /సుల్తానాబాద్ :** మహిళలు తమ స్వశక్తితో ఎదగాలని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింత కుంట విజయరమణారావు అన్నారు. ఆదివారం సుల్తానాబాద్ మండలంలోని గర్రెపల్లి గ్రామంలో అభయ ఫౌండేషన్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 3నెలల పాటు ఉచిత కుట్టు శిక్షణ,మెహందీ తరగతులు శిక్షణ పూర్తియనందున సందర్భంగా పెద్దపల్లి ఏమ్మెల్యే విజయరామణారావు చేతుల మీదుగా మహిళలకు కుట్టు మిషన్స్,సర్టిఫికెట్స్ అందజేశారు. అభయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 34 మంది మహిళలకు ఉచిత శిక్షణతో పాటు సర్టిఫికెట్ సబ్సిడీతో మిషన్స్ అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు తమ స్వంత ఉపాధి మార్గాన్ని ఎంచుకొని కుంబుంబానికి ఆసరాగా నిలిచేలా ఉండాలని మహిళలు ముందుకొస్తే ఏదైనా సాధించగలరని అన్నారు . ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాలాజిరావు,ఎంపీడీఓ దివ్య దర్శనరావు,అభయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు సుంకు బాలచంద్ర,మాజీ సర్పంచ్ వీరగోని సుజాత రమేష్,ఎంపీటీసీ పులి అనూష, కో ఆర్డినేటర్ అరుణ, ట్రైనర్ స్వప్న,మాజీ ఎంపీటీసీ పులి వెంకటేశం,మాజీ సింగిల్ విండో చైర్మన్ జానీ,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఫుడ్ పాయిజన్‌తో విద్యార్థులకు అస్వస్థత




ప్రజాపక్షం/కరీంనగర్‌ప్రతినిధి: కరీంనగర్ నగరంలో టిఫిన్ తిన్న విద్యార్థులు ఫుడ్ పాయిజన్‌తో తీవ్ర అస్వస్థకు గురికావడానికి కారణమైన పట్టణంలోని మంకమ్మతోటలో గల శ్రీ చైతన్య కళాశాల హాస్టల్‌ను మూసివేయాలని విద్యార్థి, యువజన నాయకులు డిమాండ్ చేశారు. అస్వస్థకు గురైన విద్యార్థులను నగరంలోని రాఘవేంద్ర హాస్పిటల్‌లో ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మచ్చ రమేష్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోనగిరి మహేందర్, బ్రాహ్మణపల్లి యుగంధర్, నగర కార్యదర్శి చెంచల మురళి, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు తిప్పారపు రోహిత్, నగర కార్యదర్శి వినయ్ సాగర్, ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు చెంచల నవీన్, ఏఐఎస్ఎఫ్ నాయకులు కసిరెడ్డి సందీప్ రెడ్డి, వినయ్‌లు పరామర్శించారు. అనంతరం శ్రీ చైతన్య కళాశాల యాజమాన్య మొండి వైఖరిని నిరసిస్తూ కళాశాల ముందు విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కరీంనగర్ నగరంలో విచ్చలవిడిగా ప్రైవేట్ హాస్టళ్లు నెలకొన్నాయని, వీటిని పర్యవేక్షించే అధికారులే లేకపోవడం వల్ల ఇష్టానుసారంగా నిర్వహిస్తున్నారన్నారు. ప్రైవేట్ హాస్టళ్లు ప్రభుత్వ నిబంధనలు పాటించడం లేదన్నారు. శ్రీ చైతన్య కాలేజీలో ఉదయం జరిగిన సంఘటన దీనికి ఉదాహరణ అని ఆయన ఆరోపించారు. లక్షలాది రూపాయల ఫీజులు వసూలు చేస్తూ ప్రైవేట్ కళాశాలలో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని, వీరిని నియంత్రించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు ప్రతి రోజు ఇచ్చే ఆహారం నాణ్యత లోపిస్తుందని, నాణ్యత ప్రమాణాలు పాటించని వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. కనీసం నెలకు ఒకసారి అయినా ఫుడ్ అధికారులు, మున్సిపల్ అధికారులు వసతి గృహాలను సందర్శిస్తే వీరు ఇచ్చే ఆహారం ఏ విధంగా ఉంటుందో అర్థమవుతుందన్నారు. హాస్టళ్లలో రాత్రి మిగిలిన అన్నాన్ని కిచిడిగా మార్చుతున్నారని, పరిశుభ్రత పాటించకుండా నాణ్యత లేని నిత్యావసర వస్తువులను నాసిరకం వాడుతున్నారని, దీంతో విద్యార్థులకు నష్టం జరిగిందన్నారు. ఇంత జరిగినా శ్రీ చైతన్య కళాశాల చైర్మన్ అస్వస్థకు గురైన విద్యార్థులను పరామర్శించకపోవడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి కిందిస్థాయి అధికారులను ఆదేశించి ప్రతి హాస్టళ్లలో తనిఖీలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అస్వస్థకు గురైన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని ఆయన కోరారు. లేని పక్షంలో విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

## ఆటోబోల్తా మహిళ దుర్మరణం..

ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట: ఎల్లారెడ్డిపేట మండలం రాజన్నపేట గ్రామంలో ఆటోబోల్తా పడి మహిళ మృతి చెందింది.ఆదివారం రాజన్నపేటకు ప్రయాణికులతో ఆటోవెలుతుంది.ఈక్రమంలో డ్రైవర్ నిర్లక్ష్యంతో నడిపడమే కారణమని స్థానికులు అంటున్నారు.పరిమితికి మించి ప్రయాణికులతో నడపడం మంచిదికాదు అని పోలీసులు అవగాహన సదస్సులు నిర్వహించినా ఫలితం లేకపోలేదు.ఇకపై ఆటోలు,ట్రాక్టర్లు అజాగ్రత్తగా నడిపి మరణానికి కారణమైతే భారీగా జరిమానాలు విధిస్తామని పోలీసులు హెచ్చరించారు.మృతి చెందిన మహిళ కోనరావుపేట దర్మారం గ్రామానికి బొద్దు చంద్రవ్వగా పోలీసులు గుర్తించారు.ఎల్లారెడ్డిపేట పోలీసులు వివరాలు సేకరించి కేసు నమోదు చేస్తున్నామన్నారు.

## ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు అభినందనీయం



ప్రజాపక్షం/గొల్లపల్లి: గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి పేదలకు సేవ చేయడం అభినందనీయమని మండల కాంగ్రెస్ నాయకుడు రమేష్ రెడ్డి అన్నారు. శ్రీ పావని మల్టీస్పెషాలిటీ హస్పిటల్ జగిత్యాల వారి ఆధ్వర్యంలో గొల్లపల్లి మండలం శ్రీరాముల పల్లి గ్రామంలోని రైతు సంఘం భవనం వద్ద ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ మొదలైన విష జ్వరాల బారిన ప్రజలు పడే ప్రమాదం ఉందని, ముందస్తుగానే గ్రామంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో వైద్య శిబిరంలో పాల్గొని, వారికి సంబంధించి నటువంటి సమస్యలను డాక్టర్‌కు చెప్పగా వారికి తగిన పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. తదుపరి డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి వర్షాకాలం దృష్ట్యా అంటు రోగాలు ప్రబలే అవకాశం ఉందని, ప్రతి ఒక్కరు జాగ్రత్త వహించాలని అన్నారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో మురుగునీరు నిల్వ ఉండకుండ చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరు కాచి చల్లార్చిన నీటిని తాగాలని అలాగే వేడి పదార్థాలను ఆహారంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డా. పి. శ్రీకాంత్ రెడ్డి, హస్పిటల్ సిబ్బంది, మండల కాంగ్రెస్ నాయకులు రమేష్ రెడ్డి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయ ఉద్యోగుల పదవీ విరమణ

ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి: రాజన్న ఆలయ లో వివిధ హోదాలో విధులు నిర్వర్తించి పదవి విరమణ అయిన ఉద్యోగులు డి.శేఖర్ ఎలక్ట్రికల్ ఏఈ, కొంటికర్ల రామయ్య శర్మ హార్మోనిస్ట్, బొడుసు నర్సయ్య జూనియర్ అసిస్టెంట్, పి.శివరాజ్ జూనియర్ అసిస్టెంట్, జి.లింగయ్య స్కావెంజర్ లను ఈఓ రామకృష్ణ శాలువతో సత్కరించారు. అనంతరం ఆలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సంకేపల్లి హరికిషన్, గౌరవ అధ్యక్షుడు సిరిగిరి శ్రీరాములు, కార్యదర్శి కూరగాయల శ్రీనివాస్, ఈఈ రాజేష్, అరుణ్, సురేష్, పెంట శ్రీను, ఎడ్ల శివ తదితరులు పాల్గొని శాలువలతో సత్కరించారు.

## విద్యుత్ అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం




ప్రజాపక్షం/జగిత్యాలరూరల్: జగిత్యాల రూరల్ మండలంలోని పేర్కపల్లి, హన్మాజిపేట గ్రామాల మధ్యలో రహదారి పక్కన గల విద్యుత్ స్తంభాల తీగలు క్రిందికి వేలాడుతూ ప్రమాదకరంగా మారి రహదారి వెంట వెళ్లే వాహనదారులకు పాదాచారులకు తీవ్ర ఇబ్బందికరంగా, ప్రాణాంతకంగా ఉన్నాయని పెర్కపల్లి, హన్మాజిపేట గ్రామాల ప్రజలు, రైతులు, వాహనదారులు వాపోతున్నారు. దాదాపుగా సంవత్సరం కంటే ఎక్కువ రోజుల నుండి విద్యుత్ తీగలు ప్రమాదకరంగా ఉన్నాయని, పలువురు విద్యుత్ అధికారులకు తీగలు సరిచేయాలని విన్నవించినా కూడా విద్యుత్ అధికారులతో చలనం లేకపోవడంపై ప్రజలు తీవ్ర విమర్శలు చేస్తున్నారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి క్రిందికి వేలాడుతున్న విద్యుత్ తీగలను సరిచేయాలని పెర్కపల్లి హన్మాజిపేట గ్రామాల ప్రజలు, రైతులు వాహనదారులు కోరుతున్నారు.

## ఋగ్వేద ఘనాపాఠి బ్రహ్మశ్రీ జోషి మధుసూదన్‌శర్మ

ప్రజాపక్షం/నిజామాబాద్ జూన్ :టి20 వరల్డ్‌కప్ గెలుస్తుందని ముందే చెప్పామని ప్రముఖ వేదపండితుడు అంతర్జాతీయ స్థాయి స్వర్ణ కంకణ ఋగ్వేద ఘనాపాఠి బ్రహ్మశ్రీ జోషి మధుసూదన శర్మ జోష్యం పిలిచిందని ఒక ప్రకటనలో తెలిపారు. ఉగాది పంచాంగ శ్రవణంలో చెప్పినట్టుగా దేశం క్రీడా రంగంలో అత్యున్నతమైన ప్రతిభ కనబర్చి మన దేశానికి ప్రపంచ స్థాయిలో పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చి వరల్డ్ కప్ సాధిస్తుందని తెలుపామని ఆ రోజు చెప్పినట్లుగా ఈనాడు ఇండియా టీ20 వరల్డ్ కప్ గెలిచిందని తమ చెప్పినట్లుగా తన జోశ్యం ఫలించినందుగా సంతోషంగా ఆనందంగా ఉందని ఈ సంవత్సరం దేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెంది ప్రపంచ స్థాయిలో కీర్తి ప్రతిష్టలు వస్తాయని తెలిపారు.

## బాధితుడి కుటుంబానికి ఫేస్‌బుక్ మిత్రుల ఆర్థిక సహాయం



ప్రజాపక్షం/ ధర్మపురి : వెన్నెముకకు జరిగిన ఆపరేషన్ వికటించగా రెండు కాళ్లు, ఓ చేయి పని చేయకపోవడంతో గత రెండేళ్ల నుండి మంచానికే పరిమితం అయిన ఓ బాధితుడి కుటుంబానికి ఫేస్ బుక్ మిత్రులు రూ.లు 1.45 లక్షలు సాయం అందించారు. వివరాలు ఇలా ఉన్నాయి. జగిత్యాల జిల్లా ధర్మపురి మండల కేంద్రానికి చెందిన దొంగరి సురేష్ గత కొన్ని సంవత్సరాల నుండి ఆటో నడుపుతూ భార్య, ఇద్దరు కూతుళ్లను పోషిస్తూ అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నాడు. సురేష్‌కు రెండేళ్ల క్రితం వెన్నెముకకు సమస్య ఏర్పడడంతో ప్రభుత్వ సాయంతో సర్జరీ చేయించారు. దురదృష్టవశాత్తు సర్జరీ ఫెయిల్ కావడంతో రెండు కాళ్లు, ఓ చేయి పడిపోగా, మంచానికే పరిమితం అయ్యాడు. సురేష్ భార్య పద్మ కూలీ పనులు చేస్తుండగా, వచ్చే ఆదాయం ఇంటి అద్దె, తిండి ఖర్చులకు కూడా సరిపోవడం లేదు. వీరి దీన స్థితిని ధర్మపురికి చెందిన సామాజిక సేవకుడు రేణికుంట రమేష్ స్థానికుల ద్వారా తెలుసుకుని బాధిత కుటుంబానికి సాయం అందించాలని కోరుతూ జూన్ 3న ఫేస్‌బుక్‌లో పోస్టు చేశాడు. ఫేస్‌బుక్ పోస్టుకు స్పందించిన దాతలు సురేష్ భార్య పద్మ బ్యాంక్ ఖాతాకు రూ.లు 1.45లక్షలు విరాళాలు పంపించారు. వాటిని స్థానిక సిఐ రాం నర్సింహా రెడ్డి, యూనియన్ బ్యాంక్ మేనేజర్ ఆశీష్‌తో కలిసి సురేష్ కుటుంబ సభ్యులకు ఇప్పించాడు. ఈ సందర్భంగా రమేష్‌తో పాటు సాయం అందించిన దాతలను సిఐ అభినందించారు.

## ఆటో డ్రైవర్ల శ్రమదానం



ప్రజాపక్షం/శంకరపట్నం: మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆటో యూనియన్, అంబేద్కర్ చౌరస్తా, కేశవ ఆటో యూనియన్లు సంయుక్తంగా కలిసి కేశవపట్నం రహదారిపై పైపులైన్ల కోసం తవ్వి వదిలిపెట్టిన కాలువలను శ్రమదానంతో పూడ్చివేశారు. అట్టి కాల్వలతో ద్విచక్రవాహనాలు, ఆటోలు, కార్లకు ఇబ్బంది కలుగుతున్న దృష్ట్యా ఆటోడ్రైవర్లు సుంకరి కిషోర్, ముజ్జుల సౌజన్యంతో సిమెంటు, కంకర, ఇసుకతో రోడ్డుపై ఏర్పడిన గుంతలను పూడ్చారు. ఎవరో వస్తారు.. ఏదో చేస్తారని ఆశించక అంబేద్కర్ చౌరస్తా నుంచి జిల్లా పరిషత్ పాఠశాల వరకు కాలువలను పూడ్చామని ఆటో డ్రైవర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుంకరి కిషోర్, దొమ్మటి వెంకటస్వామి, పరమేశ్వర్, గడ్డం ప్రశాంత్, రసీన్, బస్టాండ్ యూనియన్ సభ్యుడు ముజ్జు తదితరులున్నారు.

## మన్‌కీ బాత్ తిలకించిన బిజెపి నాయకులు



ప్రజాపక్షం/ఇల్లందకుంట: ఇల్లందకుంట మండల కేంద్రంలో మొక్కలు నాటిన అనంతరం ప్రధాని మోడీ మన్‌కీ బాత్ కార్యక్రమాన్ని నల్లా దేవేందర్ రెడ్డి గృహంలో కార్యకర్తలతో కలిసి వీక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు కంకణాల రవీందర్‌రెడ్డి, శక్తి కేంద్ర ఇంచార్జి తడిగొప్పుల రమేష్, బూత్ అధ్యక్షుడు చదువు సాయిరెడ్డి, మాజీ సర్పంచ్ రమణాచారి, నల్లా దేవేందర్ రెడ్డి, ఒడ్డుల దేవేందర్, ఓదెలు, శ్రీకాంత్, వికాస్ పాల్గొన్నారు.

## వాలీబాల్ టోర్నమెంట్‌లో గొల్లపల్లి క్రీడాకారులు.

ప్రజాపక్షం/గొల్లపల్లి: సిద్దిపేట జిల్లా ములుగు మండలం మామిడాల గ్రామంలో మైత్రి ఫాం హౌస్‌లో జరిగిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌లో గొల్లపల్లి మండలం సీనియర్ వాలీబాల్ క్రీడాకారులు గురిజాల బుచ్చిరెడ్డి, మండల జగన్, మహమ్మద్ తాజుద్దీన్ పాల్గొన్నారు.

## లైవ్ ఎంప్లాయిస్ కో ఆర్డినేటర్‌గా రాథోడ్ కైలాశ్ ఎన్నిక

ప్రజా పక్షం/ ఇచ్చోడ : గిరిజన లంబాడీల ఐక్య వేదిక (లైవ్) ఎంప్లాయిస్ బోథ్ నియోజక వర్గం అసెంబ్లీ కో ఆర్డినేటర్‌గా రాథోడ్ కైలాశ్ ఎన్నికయ్యారని జిల్లా అధ్యక్షులు జాధవ్ మహేందర్ తెలిపారు. ఒక ప్రకటనలో తెలిపారు. తనపై నమ్మకంతో బోథ్ నియోజక వర్గం కో ఆర్డినేటర్ గా నియమించిన రాష్ట్ర అధ్యక్షులు జాధవ్ రాజ్ కుమార్, జిల్లా అధ్యక్షులు జాధవ్ మహేందర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఐక్యత కోసం తన వంతు కృషి చేస్తానని రాథోడ్ కైలాశ్ పేర్కొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం



ప్రజాపక్షం/చొప్పదండి: చొప్పదండి పట్టణంలోని ప్రాథమికోన్నత పాఠశాల ఏడో తరగతి 19992000 , జిల్లా పరిషత్ పాఠశాల పదవ తరగతి 20022003 బ్యాచ్ విద్యార్థుల పూర్వ విద్యార్థుల పూర్వ సమ్మేళన కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఒక ఫంక్షన్ హాలులో నిర్వహించిన కార్యక్రమంలో తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను విద్యార్థులు సన్మానించి వారు చదువుకున్న కాలంలో జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వేముల జనార్దన్, పూర్ణచంద్రరావు, ప్రకాష్, లక్ష్మి నర్సయ్య, విశ్వనాథం, ఊర్మిళాదేవి, అనిత దేవి, మంజుల, జలజారాని, మాధురి, వినోద, ఇందిర, యశోద, భారతి, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ ఆక్ట్ 1861 అమలుః ఎస్పీ

ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ః నిర్మల్ జిల్లాలో శాంతి భద్రతల దృష్ట్యా,ప్రశాంతత ను పెంపొందించేందుకు జులై 1 నుండి 31 వరకు,జిల్లా అంతటా 30 పోలీస్ ఆక్ట్ 1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపిఎస్,ఆదివారం రోజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ 30 పోలీస్ ఆక్ట్ 1861 అమలులో ఉన్నందున జిల్లాలో సబ్ డివిజనల్ పోలీస్ అధికారి లేదా పోలీస్ ఉన్నత అధికారుల నుంచి అనుమతి లేకుండా ఎటువంటి పబ్లిక్ మీటింగులు,ఊరేగింపులు,ధర్నాలు జరపరాదు,నిషేధిత ఆయుధములు



అయిన కత్తులు,చాకులు,కర్రలు,జెండా కర్రలు,దుడ్డు కర్రలు,తుపాకులు,ప్రేలుడు పదార్థములు,నేరమునకు పురిగొల్పే ఎటువంటి ఆయుధములను వాడరాదు.ప్రజలకు ఇబ్బంది,చిరాకు కలిగించేందుకు దారితీసే పబ్లిక్ మీటింగ్ లను,జనసమూహం ప్రోగు అవుట వంటివి నిషేధం.రాళ్ళను జమ చేయుట,ధరించి సంచరించుట వంటివి నిషేధం.లౌడ్ స్పీకర్లు,డీజే లు వంటివి కూడా ఈ సమయంలో నిషేధము.నియమాలు ఎవరైనా ఉల్లంఘించిన 30 పోలీస్ ఆక్ట్ 1861 కింద శిక్షార్హులు అగుదురని ఎస్పీ పేర్కొన్నారు.

## ఎంపి దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తాం



ప్రజాపక్షం/మల్లాపూర్ : మండలంలోని ముత్యంపేట గ్రామానికి చెందిన రజక కులస్థుల సమస్యను ఎంపి అరవింద్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని బిజెపి మండల అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం రజక కుల సంఘ సభ్యులను కలిసి సమస్యను అడిగి తెలుసుకున్నారు. ప్రధాన సమస్యగా ఉన్న మడేలయ్య ఆలయానికి వెళ్లే దారి సరిగ్గా లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలపగా ఎంపి దృష్టికి తీసుకెళ్లి సిసి రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తామని అన్నారు. తమ సమస్యకు పరిష్కారం చూపుతామని తెలపడంతో రజక కులస్థులు బిజెపి నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తిరుపతి రెడ్డి, రజక కుల సంఘం సభ్యులు ఉన్నారు.

## ఘనంగా బోనాల జాతర



ప్రజాపక్షం/ఆసిఫాబాద్ ప్రతినిధి : కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం కొమురవెల్లి గ్రామంలో ఆదివారం ఘనంగా బోనాల జాతర జరుపుకున్నారు. ప్రజలందరూ కలిసి వర్షాలు సంవృద్ధిగా కురవాలని, పాడి పంటలు మంచిగా పండాలని కొమరవెల్లి గ్రామంలోని ప్రతి ఒక్కరు పోచమ్మ తల్లికి బోనాలతో వెళ్లి అమ్మవార్లకు నైవేద్యం, మేకలను బలిచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. దీంతోపాటు భూలక్ష్మి అమ్మవారికి, ఊరు దేవతకు, భీమన్నకు కూడా ఏటలతో పెద్ద ఎత్తున అందరు కలిసి మొక్కులు చెల్లించుకున్నారు. ప్రతి ఏటా కూడా అందరూ కలిసి బోనాల జాతరను ఎంతో సంబరాలతో అంగరంగ వైభవంగా జరుపుకోవడం విశేషం

## నీటి శుద్ధి కేంద్రాన్ని ప్రారంభించిన ఆర్.జీ 3 జీ.ఎం

ప్రజాపక్షం/రామగిరి: సింగరేణి సంస్థ భూ నిర్వాసితుల సంక్షేమానికి వెనకాడదని రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.సుధాకర రావు అన్నారు. ఆదివారం కమాన్పూర్ మండలం లోని ముల్కలపల్లి గ్రామం నందు సుమారు 4 లక్షల 50వేల రూపాయల వ్యాయముతో సింగరేణి సంస్థ సి ఎస్ ఆర్ నిధులతో ఏర్పాటుచేసిన నీటి శుద్ధి కేంద్రం ( ఆర్వో ప్లాంట్) ను రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.సుధాకర రావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ భూ నిర్వాసితుల సంక్షేమానికి వెనకాడదని, ఈ గ్రామ ప్రజల మంచినీటి సదుపాయం కోసం ఏర్పాటుచేసిన నీటి శుద్ధి కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ సెక్ర



టరీ ఎం.రామచంద్ర రెడ్డి, ఐ ఎన్ టి సి ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి, ఏరియా అధికారుల సంఘం అధ్యక్షులు సిహెచ్ వెంకటరమణ, ప్రాజెక్ట్ అధికారి ఎన్.రాధాకృష్ణ, ఎస్ ఓ టు జి ఎం జి. రఘుపతి, పర్యావరణాధికారి పి.రాజారెడ్డి, పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి లతోపాటు ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముల్కలపల్లి గ్రామం లో ఉచిత వైద్య శిబిరాన్న ప్రారంభించినఆర్.జీ -3 జీ.ఎం



ప్రజాపక్షం/రామగిరిః పెద్దపల్లి జిల్లా కమాన్పూర్ మండలం ముల్కలపల్లి గ్రామంలోని ప్రైమరీ స్కూల్ నందు సింగరేణి యాజమాన్యం ఓపెన్ కాస్ట్ 1, ఉపరితల గని, ఆర్జీ3 ఏరియా వారి ఆధ్వర్యంలో ఆదివారం గ్రామస్తులకు ఉచిత మెడికల్ క్యాంపును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆర్. జీ 3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు మెడికల్ క్యాంపు లో ఏర్పాటు చేసిన వివిధ వైద్య సదుపాయలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉత్పత్తి, ఉత్పద్గకతతో పాటు ఉద్యోగుల మరియు పరిసర గ్రామ ప్రజల సంక్షేమం కొరకు పునరాంకితం అయిందని తెలిపారు. ఈ కార్యక్రమం లో ప్రాజెక్ట్ అధికారి ఎన్.రాధాకృష్ణ, డాక్టర్ కిరణ్ రాజ్ కుమార్ ACMO ఏరియా హాస్పిటల్, జీ. రఘుపతి ఎస్ వో టూ జీ ఎం, ఎ ఐ టి యు సి బ్రాంచ్ సెక్రటరీ ఎం. రామచంద్ర రెడ్డి, ఐ ఎన్ టి యు సి ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి , ఏరియా అధికారులు సంఘం అధ్యక్షులు సి.హెచ్.వెంకట రమణ పర్యావరణ అధికారి పి.రాజారెడ్డి, పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి మెడికల్ సూపరింటెండెంట్ కల్యాణ్ చక్రవతి తో పాటు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పశుపక్షాదులకు వైద్య సేవలు అందేనా?

ప్రజాపక్షం/శీరాంపూర్ : సృష్టిలో సకల ప్రాణుల మనుగడతోనే పర్యావరణ సమతుల్యత సాధ్యమవుతుంది. శ్రీరాంపూర్ ప్రాంతంలోని బస్టాండ్ సమీపంలో ఒక తల్లి కుక్క తన పిల్లను కాపాడడం కోసం పడే ఆరాటం పలువురిని కలవరపరిచింది. మూగ జీవి కుక్క తన పిల్లను కాపాడుతారనే భావనతో రోడ్డుపై వెళ్లే ప్రతి వాహనాన్ని అరుస్తూ పిలిచినప్పటికీ విషయం తెలియక పట్టించుకునే వారే లేకపోయారు. పిల్ల కోసం తల్లి కుక్క పడే వేదనను చూడలేక స్థానికులు కుక్కపిల్ల ప్రాణాలను కాపాడేందుకు పాలు పట్టించారు. హెల్ప్ లైన్ నెంబర్ కు ఫోన్ చేసిన స్పందించని సిబ్బంది పైన సంబంధిత అధికారులు శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుకుంటున్నారు.

## శ్రీ ఆది వరహాస్వామి సన్నిధిలో చిన్నారుల నృత్య ప్రదర్శన

ప్రజాపక్షం/రామగిరి : కమాన్ పూర్ మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ ఆదివార స్వామి సన్నిధిలో ఆదివారం రోజున చిన్నారుల నృత్య ప్రదర్శన జరిగింది.ఆదివారం ప్రదర్శన శ్రీ మువ్వగోపాల కల్చరల్ ఆర్ట్స్ అకాడమీ విజయవాడ వారి సౌజన్యంతో నృత్యోత్సవం నిర్వహించారు. ఈ నృత్యం కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల నుండి చిన్నారులు వచ్చి కూచిపూడి నృత్య ప్రదర్శన నిర్వహించారు. ఈ నృత్య ప్రదర్శనలో పాల్గొన్న ప్రతి చిన్నారికి మువ్వ ఈ నృత్య ప్రదర్శనలో పాల్గొన్న ప్రతి నృత్య కళాకారులకు శ్రీ మువ్వ గోపాల కల్చర్ అకాడమీ వారు మెమెంటోతో పాటు సర్టిఫికెట్లు అందజేశారు. కాగా ఈ నృత్య ప్రదర్శనలో సుమారు 150 మంది చిన్నారులు పాల్గొ



న్నారు. అలాగే 20 మంది గురువుల ఆధ్వర్యంలో ఈ నృత్య ప్రదర్శన జరిగింది. నృత్య ప్రదర్శన ఎంతో అలరించింది. మువ్వగోపాల కల్చరల్ ఆర్ట్స్ నిర్వాహకులు నందిరాజు అరుణ కళ్యాణి సాయి నరసింహ కృష్ణ పాల్గొని చిన్నారులకు మెమెంటోలను అందజేశారు.

## ఘనంగా పెద్దమ్మ తల్లి బోనాల పండుగ

ప్రజాపక్షం/తానూర్ః మండల కేంద్రంలో ఆదివారం పెద్దమ్మ తల్లి బోనాల పండుగ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.దగాపెల్లి లో ఉన్న పెద్దమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అర్చన,అభిషేకం చేశారు.మహిళలు బోనాలు ఎత్తుకొని ప్రధాన వీధుల గుండా వెళ్లి,భాజా భజంత్రీల మధ్య పోతారాజులు,గ్రామ ప్రజలు నాట్యాలు చేస్తూ దగాపల్లిలో ఉన్న ఆలయానికి చేరుకుని పెద్దమ్మ తల్లికి బోనాలు సమర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు తాడేవార్ విట్టల్,మాధవ్ రావ్ పటేల్,ఆలయ కమిటీ అధ్యక్షుడు పంగి పండరి,ఆలయ కమిటీ ఉప అధ్యక్షుడు ధర్మోడ్ రాములు,సొసైటీ డైరెక్టర్ హెచ్.పుండ్లిక్,శిశు మందిర్ అధ్యక్షుడు జాదవ్ శివాజీ రావ్ పటేల్, ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి గోవింద్ పటేల్,పండరి, ధర్మోడ్ సుభాష్,గ్రామ పెద్దలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి అమల్లోకి కొత్త చట్టాలు.

ప్రజాపక్షం / జగిత్యాల ప్రతినిధి : జూలై 1 అనగా నేటి నుండి భారత ప్రభుత్వ నూతన నేర న్యాయ చట్టాలు 2023 అమలులోకి రానున్నట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పేర్కొన్నారు. ఈ చట్టాల ద్వారా కేసుల దర్యాప్తులో వేగం, బాధితులకు సత్వర న్యాయం లభిస్తాయన్నారు. అమల్లోకి రానున్న కొత్త చట్టాలు మన దేశ అంతర్గత భద్రతలో నూతన శకాన్ని ప్రారంభించనున్నాయని పేర్కొన్నారు. ఈ నూతన చట్టాల ద్వారా కేసుల దర్యాప్తు విధానాలు, విచారణ పద్ధతుల్లో మార్పు వస్తుందని, ప్రజలకు మరింత సమర్థవంతంగా సత్వర సేవలు అందించే



అవకాశం ఉందని తెలిపారు. కొత్తగా రూపొందించిన మూడు చట్టాలు భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్యా అధినియం. జిల్లాలో ఉన్న పోలీస్ అధికారులకు, సిబ్బందికి విడతల వారీగా శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ మూడు కొత్త క్రిమినల్ చట్టాలలో సమకాలీన కాలం, వాడుకలో ఉన్న సాంకేతికతలకు అనుగుణంగా అనేక కొత్త నిబంధనలు చేర్చడం జరిగిందన్నారు. బాధిత వ్యక్తుల హక్కులను పరిరక్షించడం, నేరాల విచారణను సమర్థవంతంగా నిర్వహించడానికి అనుగుణంగా కొత్త క్రిమినల్ చట్టాలకు చాలా రూపొందించడం జరిగిందన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం : జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన 2002 నుండి 2003 విద్యా సంవత్సరంలో చదివిన పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని మండల కేంద్రం శివారులోని ధర్మారం స్వామి వెంకటేశ్వర ఆలయ కళ్యాణ మండపంలో ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులచే జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. గురువుల ఉపన్యాసాలతో తిరిగి పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అనంతరం పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులను శాలువా మెమొంటోలతో ఘనంగా సత్కరించారు. చాలా రోజుల తరువాత కలిసిన అప్పటి పూర్వ విద్యార్థులు ఒకరినొకరు ఆనందంగా పలకరించుకుంటూ ఆట పాటలతో ఆనందంగా చిందులు వేశారు. అనంతరం పూర్వ విద్యార్థులు గురువులతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో 2002 2003 విద్యార్థులతో పాటు అప్పటి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.)

## జిల్లా సంఘం అన్ని విధాలుగా అండగా ఉంటుంది

ప్రజాపక్షం/మల్లాపూర్: మండలకేంద్రంలోని మున్నూరు కాపు కులానికి చెందిన విద్యార్థిని విద్యార్థులు చదువుల్లో రాణిస్తూ ఉత్తమ ప్రతిభ కనబర్చడంతో మండల శాఖ ఆధ్వర్యంలో మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు వొద్నాల రాజశేఖర్ అభినందించి సత్కరించారు. ఈ సందర్భంగా ఆదివారం విద్యార్థిని విద్యార్థులను శాలువాతో సత్కరించి భవిష్యత్తులో చదువుల్లో రాణించి, మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. విద్యార్థిని విద్యార్థులకు జిల్లా సంఘం అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. అలాగే వివిధ హోదాల్లో పని చేస్తున్న వారిని అయితే సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో



మున్నూరు కాపు మండల అధ్యక్షులు ముత్యాల శంకర్, సరికెల మహిపాల్, సంఘం సభ్యులు నరేష్, చంద్రశేఖర్, మహేష్, భూమారెడ్డి, రాజన్న, జలపతి, రమేష్, నాగరాజు, నరేష్, రాజేందర్, రమేష్ పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు అభినందనీయం

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి పేదలకు సేవ చేయడం అభినందనీయమని మండల కాంగ్రెస్ నాయకుడు రమేష్ రెడ్డి అన్నారు. శ్రీ పావని మల్టీస్పెషాలీటి హాస్పిటల్ జగిత్యాల వారి ఆధ్వర్యంలో గొల్లపల్లి మండలం శ్రీరాముల పల్లి గ్రామంలోని రైతు సంఘం భవనం వద్ద ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ మొదలైన విష జ్వరాల బారిన ప్రజలు పడే ప్రమాదం ఉందని,



ముందస్తుగానే గ్రామంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో వైద్య శిబిరంలో పాల్గొని, వారికి సంబంధించినటువంటి సమస్యలను డాక్టర్‌కు చెప్పగా వారికి తగిన పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. గ్రామంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసిన శ్రీ పావని మల్టీస్పెషాలీటి హాస్పిటల్ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డికి శ్రీరాముల పల్లి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డా. పి. శ్రీకాంత్ రెడ్డి, హాస్పిటల్ సిబ్బంది, మండల కాంగ్రెస్ నాయకులు రమేష్ రెడ్డి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అప్పుల బాధ తట్టుకోలేక ఉరి వేసుకుని ఆత్మహత్య..

**ప్రజాపక్షం/లోకేశ్వరం:** సేవలాల్ తాండా కు చెందిన పవర్ కృష్ణ వయసు (28) ఆర్థిక పరిస్థితి బాగాలేక,ఇతరుల వద్ద చేసిన అప్పులు,మద్యం కు బానిసై దిగ్భ్రాంతి కిలోనై ఆదివారం ఉదయం 10 గంటలకు ఎవరూ లేని సమయంలో తన ఇంటిలో దూలనికి తాడుతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకొని చనిపోయాడు.మృతుని భార్య పవర్ అశ్విని ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ దిగంబర్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడతామన్నారు.

## కాంగ్రెస్ నాయకులు పరామర్శ



**ప్రజాపక్షం/ముత్తారం :** రెండు రోజుల క్రితం కేషనపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ సిరవెన అజయ్ ఆదివారం కరీంనగర్ హాస్పిటల్ లో మృతిచెందగా మృతుడి పార్థివదేహాన్ని సందర్శించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు.ఈఓదర్పు కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బియ్యని శివకుమార్,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్రం సంతోష్,బియ్యని రాజబాబు,బియ్యని రాజేందర్ తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులున్నారు.

## కమాన్‌పూర్ నూతన లయన్స్ క్లబ్ అధ్యక్షులుగా సాన రామకృష్ణారెడ్డి

**ప్రజాపక్షం/ రామగిరి :** కమాన్ పూర్ నూతన లయన్స్ క్లబ్ అధ్యక్షులుగా జూలపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ఆదర్శనగర్ కు చెందిన సాన రామకృష్ణ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ కమాన్ పూర్ 2వ ప్రతిష్టపన మహోత్సవంలో భాగంగా స్థానిక సాన రామకృష్ణ రెడ్డి గార్డెన్ లో ఆదివారం నిర్వహించారు.ఈ సందర్బంగా ఘనంగా సాంస్కృత కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇన్ స్టాలేషన్ ఆఫీసర్ సింహరాజు కోదండరాంకమాన్ పూర్ నూతన లయన్స్ క్లబ్ అధ్యక్షులుగా సాన రామకృష్ణారెడ్డి,ప్రధాన కార్యదర్శిగా నల్లవెల్లి శంకర్, కోశాధికారిగా డాక్టర్ పి.విజయకుమార్ లతోపాటు లయన్స్ క్లబ్ సభ్యులు ప్రమాణ స్వీకారం చేయించిన్నారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ.. లయన్స్ క్లబ్ ఆఫ్ కమాన్ పూర్ ఆధ్వర్యంలో నిరుపేదలకు ఉచితంగా కంటి ఆపరేషన్ లు నిర్వహించడంతో పాటు షుగర్ పరీక్షలు, నిరుపేదలకు ఆర్థిక సహాయం అందించారన్నారు. ఈ కార్యక్రమంలో ఇండక్షన్ ఆఫీసర్ వేల్పూరి సంపత్ రావు, బండ బాబురావు, ఉట్ల అశోక్, గుంత వినోద్, లయన్ సభ్యులు ఇనగంటి భాస్కరరావు, కోలేటి మారుతి, బొజ్జ రాజసాగర్, చౌదవరపు లింగమూర్తి, తిమ్మరాజు శరత్ కుమార్, పాల్గొన్నారు.

## సిబ్బంది బాధ్యతతో పని చేయాలి.. ఎస్‌పి

**ప్రజాపక్షం / ఆసిఫాబాద్ ప్రతినిధి :** పోలీస్ సిబ్బంది బాధ్యతతో పని చేయాలని, కేసుల్లో సాంకేతికపరమైన సహాయం అందిస్తూ వాటి పరిష్కారానికి కృషి చేయాలని కొమురం భీం ఆసిఫాబాద్ ఎస్‌పి డి.వి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గల డిసిఆర్‌బి (డిస్టిక్ క్రైమ్ రికార్డ్ బ్యూరో), ఐటి కోర్, డిపిఒ పలు విభాగాల్లోని కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసి వివిధ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ ప్రతి రికార్డులు అప్ టు డేట్ ఉండాలని తెలియజేశారు. గభరోసా సెంటర్ ద్వారా ఇప్పటివరకు రిజిస్టర్ అయిన కేసులను, భరోసా సెంటర్ ద్వారా సహాయం పొందిన మహిళలు, బాలికల యొక్క వివరాలను అడిగి తెలుసుకున్నారు. బెల్ ఆఫ్ ఆమ్స్ లో గల వివిధ ఆయుధాలను, వాటి యొక్క కండిషన్‌ను అడిగి తెలుసుకు



న్నారు. ఆయుధాలను ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. బాధ్యతాయుతంగా విధులను నిర్వర్తించాలని విధుల్లో ఎలాంటి నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ప్రభాకర్ రావు, రమేష్, అడ్మిన్ ఆర్ ఐ పెద్దయ్య ఎంటి ఆర్ ఐ అంజన్న, భరత్ భూషణ్, ఏవో శ్రీనివాస్, ఏసూపర్డెంట్ ,బిసూపర్డెంట్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు

## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

**ప్రజాపక్షం/కాగజ్‌నగర్ రూరల్:** కాగజ్‌నగర్ మండలంలోని చింతగూడ జిల్లా పరిషత్ సెకండరి పాఠశాల 199899 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీక కలయిక ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు పాఠశాలలో వారి పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. విద్యార్థులు ఒకరిని ఒకరు కలుసుకొని వారి వారి కుటుంబాల పరిస్థితులను, యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ పాఠశాలలో విద్యను అభ్యసించిన రోజుల్లో గత స్మృతులను నెమరు వేసుకున్నారు. పాఠశాల స్థాయి విద్యను అభ్యసించిన రోజులు ఎంతో విలువైన రోజులని ఈ సందర్భంగా పలువురు పూర్వ విద్యార్థులు తమ మనోభావాలను వ్యక్తపరిచారు. రావుల శ్యామ్‌సుందర్, కోట రమేష్,



గోమాస శ్రీనివాస్, మురళీకృష్ణ, ఆనంద్‌కుమార్‌లు పూర్వ విద్యార్థుల చిరునామాలు తెలుసుకోవడం ద్వారా వీరి కలయిక సాధ్యమైంది. 26 సంవత్సరాల తర్వాత ఈ పాఠశాలలో విద్యార్థులను తోటి ఉపాధ్యాయులను కలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం ఉపాధ్యాయులను విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మురళీధర్, ఉపాధ్యాయులు పూర్ణచందర్ రావు, అన్నపూర్ణ, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతు భరోసా తక్షణం విడుదల చేయాలి

**ప్రజాపక్షం/చొప్పదండి:** వ్యవసాయ సీజన్ ప్రారంభమై పనులు ముమ్మరంగా నడుస్తున్నందున రైతు భరోసా నిధులు తక్షణమే విడుదల చేయాలని ఎంపిపి చిలుక రవీందర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం చొప్పదండి మండల పరిషత్ కార్యాలయంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సమావేశ మందిరంలో జరిగిన మండల




పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొన్నారు. పిఎం కిసాన్ ఈ కేవైసీ సంపూర్ణయంగా చేయించాలని, రైతు బీమా వందశాతం లక్ష్యాన్ని చేరుకోవడానికి ప్రజాప్రతినిధుల సహకారాన్ని అవసరమైతే తీసుకోవాలని వ్యవసాయ అధికారులను ఎంపిటిసి ఫోరం అధ్యక్షుడు సింగిరెడ్డి కృష్ణారెడ్డి కోరారు. ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాలలో డాక్టర్లు నియమిత సమయం ప్రకారం ఉండేలా చూడాలని రాగంపేట ఎంపిటిసి సభ్యుడు సింగిరెడ్డి కృష్ణారెడ్డితో పాటు పలువురు సభ్యులు డిమాండ్ చేశారు. రాగంపేట శివారులో నూతన విద్యుత్ సబ్ స్టేష్ మంజూరయ్యేలా చర్యలు తీసుకోవాలని , రాగంపేట రెవెల్లె ఫీడర్లు సబ్ స్టేషన్ నుంచి దూరంగా ఉన్నందున విద్యుత్ సరఫరాకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, రుక్మాపూర్ గ్రామంలో రైతులు పొలాలకు వెళ్లే రోడ్డును ఉపాధిహామీ అధికారులు అభివృద్ధి చేయకపోవడం పట్ల ఎంపిపి చిలుక రవీందర్ తీవ్ర ఆగ్రహం వక్తం చేశారు. ఆర్నకొండ గోపాలరావుపే రోడ్డుకు నిధులు మంజూరైనప్పటికీ కాంట్రాక్టర్ ఎందుకు పనులు ప్రారంభించడం లేదని , 15 రోజుల్లో పనులు ప్రారంభించకపోతే ఆందోళన కార్యక్రమాలు తప్పవని రాగంపేట ఎంపిటిసి సింగిరెడ్డి కృష్ణారెడ్డి హెచ్చరించారు. అనంతరం ఎంపిడివో ఆఫీసు అధికారులు , సిబ్బంది ఇదే చిట్టచివరి సర్వసభ్య సమావేశం అయినందున మండల పరిషత్ అధ్యక్షునికి, ఎంపిటిసి సభ్యులను సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి గొల్ల సునంద, తోట కోటేష్, కూకట్ల తిరుపతి, కట్టెకోల తార, బత్తుల లక్ష్మి నారాయణ, ఎంపివో రాజగోపాల్ రెడ్డి, కార్యాలయ సూపరిండెంట్ శ్రావణ్, కుమార్ రావు, పంచాయతీ రాజ్ ఏఈ సముద్రాల విజయ సారథి, వ్యవసాయ అధికారి వంశీకృష్ణ, విద్యుత్ నీటిపారుదల ఉపాధి హామీ, ఐకెపి సహాయ ప్రాజెక్టు అధికారి నర్మదా, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రమాదేవి, మండల విద్యాధికారి వేణుకుమార్ తదితరులున్నారు.

## అనాథ పిల్లలకు యూనిఫామ్స్ అందజేత

**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** మంచిర్యాల ఇండియన్ రెడ్ క్రాస్ సోసైటీ అనాథ ఆశ్రమంలో ఉన్న నిరుపేద పిల్లలకు పాఠశాల యూనిఫామ్స్‌ను ఆదివారం చెన్నూర్‌కు చెందిన కీర్తన, అజయ్ దంపతులు అందజేశారు. అనాథ ఆశ్రమంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చెన్నూర్‌కు చెందిన పిల్లలమర్రి దర్శన్ జ్ఞాపకార్థం వారి తల్లిదండ్రులు అనాథ ఆశ్రమంలోని 18 మంది పిల్లలకు 13 వేల రూపాయల విలువ చేసే పాఠశాల యూనిఫామ్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సోసైటీ నిర్వాహకుడు, రెడ్‌క్రాస్ సోసైటీ జనరల్ సెక్రటరి చందూరి మహేందర్, ఆశ్రమ ఇంచార్జి సత్యనారాయణ రెడ్డి, శ్రీనివాస్, శివకుమార్‌పాల్గొన్నారు.

పరామర్శ:ప్రజాపక్షం/ కాసిపేట : కాసిపేట కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు సిద్ధం తిరుపతిని మంచిర్యాల మాజీ ఎంఎల్‌ఎ దివాకర్ రావు ఆదివారం పరామర్శించారు. తిరుపతి తండ్రి ఇటీవల స్వర్గస్తులైన విషయం తెలుసుకున్న మంచిర్యాల మాజీ ఎంఎల్‌ఎ దివాకర్ రావు తిరుపతి నివాసానికి చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం చిత్రాపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి



**ప్రజాపక్షం/చొప్పదండి:** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని బిజెపి చొప్పదండి పట్టణ అధ్యక్షుడు బత్తిని ప్రశాంత్ గౌడ్ పేర్కొన్నారు. డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ పురస్కరించుకుని చొప్పదండి పట్టణ కేంద్రంలో 156వ బూత్ పరిధిలో బూత్ అధ్యక్షుడు చల్లా అనూష ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పట్టణ అధ్యక్షుడు బత్తిని ప్రశాంత్ పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని కాపాడడం కోసం బాధ్యతగా తీసుకుని మొక్కలు నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు చిల్ల శ్రావణ్, జిట్ట కుమార్, జాగిరి రాజేందర్, ఆకాష్, నిఖిల్, రవి, మనోహర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముగిసిన ఉచిత పతాంజలి యోగా శిక్షణ



**ప్రజాపక్షం/చొప్పదండి:** చొప్పదండి పట్టణంలో మూడు రోజుల పాటు జరిగిన ఉచిత పతాంజలి యోగా శిక్షణా కార్యక్రమం ఆదివారం వాకర్స్ క్రీడా మైదానంలో జరిగింది. యోగా శిక్షణ కార్యలు మంజు ఆద్వర్యంలో పతాంజలి యోగా శిక్షణను ఉచితంగా అందింఆచరు. కొందరు శిక్షణ కార్యక్రమంలో ఆసనాలు నేర్చుకుని విజయవంతం చేశారు. శిక్షణ కార్యలు మంజుని వాకర్స్ క్లబ్ తరపున ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ సభ్యులు, తదితరులున్నారు.

## నేడు రైతు బంధుపై అవగాహన సదస్సు

**ప్రజా పక్షం/ముత్తారం :** ముత్తారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ముత్తారం కార్యాలయంలో ఉదయం 10:00 గంటలకు రైతుబంధుపై అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించనున్నట్లు సింగిల్ ఉండ చైర్మన్ అల్లాడి యాదగిరిరావు ఒక ప్రకటనలో తెలిపారు. రైతుబంధు పై సందేహాలు ఇతరత్రా సమస్యలపై అవగాహన సదస్సు కార్యక్రమానికి ముత్తారం మండలంలోని రైతన్నలందరూ సకాలంలో కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.

## మొక్కల పంపకానికి మొక్కలను సిద్ధం చేయాలి



**ప్రజాపక్షం/నిజాంసాగర్:** రానున్న హరిత హారం కార్యక్రమంలో మొక్కలను పంపిణీ చేసేందుకు గాను గ్రామపంచాయతీ కార్యదర్శులు మొక్కలను సిద్ధం చేయాలని ఏపీడీ వామన్‌రావు ఉపాధిహామీ టెక్నికల్ అసిస్టెంట్లను ఆదేశించారు. ఆయన నిజాంసాగర్ మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ ఫీల్డు అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. మండల వ్యాప్తంగా 27 నర్సరీలలో 2.70 లక్షల మొక్కలను సిద్ధం చేస్తున్నారని, గ్రామాల వారీగా ఇప్పటి నుండే మొక్కలను నాటేంపదకు గుంతలను తవ్వించాలని సూచించారు. అనంతరం ఆయన అచ్చంపేట్ గ్రామంలోని నర్సరీని పరిశీలించడం జరిగింది. ఆయన వెంట ఎంపీడీఓ గంగాధర్, ఎంపీఓ శ్రీనివాస్, టీఏలు చందు, బాలసింగ్, ప్రభాకర్, ఆయా గ్రామాల ఫీల్డు అసిస్టెంట్లు ఉన్నారు.

## పిట్లంలో తైబజార్‌కు వేలం



**ప్రజాపక్షం/పిట్లం:** పిట్లం మండలకేంద్రంలో తైబజార్ వేలంపాట గత మార్చి మాసంలో నిర్వహించినప్పటికి అనుకున్న ధర రాకపోవడంతో అధికారులు సంత వేలంపాటను అధికారులు వాయిదా వేశారు. అంతలోనే ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో సంత వాయిదా పడింది. దీంతో ఎన్నికల ప్రక్రియ ముగిసేంత వరకు 3 నెలల వరకు పాత ధరనే అధికారులు కొనసాగిస్తూ వచ్చారు. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత వేలంపాట నిర్వహించగా ప్రభుత్వం ఆశించిన ధర పలకకపోవడంతో చివరిగా మాసాన్‌పల్లికి చెందిన యాటకారి రాజేష్ అనే వ్యక్తి సంతను 8.89 లక్షల రూపాయలకు పలుకగా ఇట్టి ధరను గురించి నివేదికలు తయారు చేసి డీఎల్‌పీఓ నాగరాజుకు పిట్లం పంచాయతీ అధికారులు పంపించారు. డీఎల్‌పీఓ నిర్ణయం తుది నిర్ణయం కావడంతో ఆయన ఆదేశాల కొరకు చూస్తున్నామని పిట్లం అధికారులు పేర్కొన్నారు. ఈ వేలంపాట కార్యక్రమంలో ఎంపీడీఓ కమలాకర్, కార్యదర్శి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసాపై రైతుల అభిప్రాయ సేకరణ

**ప్రజాపక్షం/శంకరపట్నం:** మండల పరిధిలోని మెట్‌పల్లి , గద్దపాక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల అధ్యక్షుల ఆధ్వర్యంలో రైతు భరోసాపై రైతుల అభిప్రాయాలు సేకరించారు. ఈ సంధర్బంగా ఆయా సొసైటీలలో రైతుల అభిప్రాయాలను అధికారులు నమోదు చేసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా సహకార ఆడిట్ అధికారి మనోజ్ కుమార్, నోడల్ అధికారి శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి రాచకొండ శ్రీనివాస చైర్మన్లు తిరుపతిరెడ్డి, సంజీవరెడ్డి, పాలకవర్గ సభ్యులు, సీఈవోలు సదయ్య, శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.

## గోవుల సంరక్షణ మనందరి బాధ్యత



**ప్రజాపక్షం/సుల్తానాబాద్:** గోవుల సంరక్షణ మన అందరి బాధ్యత అని సుల్తానాబాద్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు అన్నారు.సుల్తానాబాద్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గోవుల సంరక్షణ కోసం వాకర్స్ అసోసియేషన్ సభ్యులు విరాళం అందజేశారు.ఆదివారం సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని మార్కండేయ కాలనీ లోని శ్రీ ధర్మ శాస్త్ర గోశాలకు విరాళం అందజేసి మరొసారి వాకర్స్ మానవత్వాన్ని చాటారు.మూగజీవాలైన గోమాతలు ఎండలో ఎండుతూ వర్షంలో తడుస్తున్నాయని వాటికి గోశాల నిర్వాహకులు రేకుల షెడ్డు నిర్మాణం చేపట్టారు. రేకుల షెడ్డు నిర్మా ణం లో భాగంగా తమవంతు సహకారంగా సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం వాకర్ ఆధ్వర్యంలో షెడ్డు నిర్మాణానికి వాకర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మంద శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ డాక్టర్ ఐల రమేష్,చొప్పరి సుమన్ వాకర్స్ తో కలిసి పదివేల రూపాయల విరాళాన్ని గోషాల నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా గోశాల నిర్వాహకులు బండారి సూర్య వాకర్ అసోసియేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొమురవెల్లి భాస్కర్, సాదుల సుగుణాకర్, పల్ల సురేష్, కామని వెంకటేశం, శ్రీకాంత్, మల్లేశం, కొలిపాక రవి, ఉల్లంగుల శ్రీనివాస్, కొమరవెల్లి శ్రీనివాస్, కాశీం సుంకవేణు, రామచంద్రం, రామకృష్ణ ప్రశాంత్, మధుశ్రీను, ప్రభాకర్, ఎల్లయ్య, సామల విద్యాసాగర్, తోపాటు అధిక సంఖ్యలో వాకర్స్ పాల్గొన్నారు.

## రైతు భరోసా పై రైతుల అభిప్రాయ సేకరణ



**ప్రజాపక్షం /సుల్తానాబాద్ :** రైతు భరోసా పై రైతు అభిప్రా య సేకరణ కార్యక్ర మాన్ని సుల్తానాబాద్ ప్రాథమిక వ్యవ సాయ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. శనివారం మండల కేంద్రంలోని వ్యవసా య సహకార సంఘం కార్యాల యం ఆవరణలో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅ తిథిగా జిల్లా సహకార అధికారి వి రామానుజం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భం గా రైతుల అభిప్రాయ సేకర ణలు అడిగి తెలుసుకున్నారు. రైతు బండ మాధవి మాట్లాడుతూ రైతుబంధుపది ఎకరాల లోపు రైతులకు ఇవ్వాలని పేర్కొన్నారు. అలాగే బీడు భూములకు రైతు బంధు ఇవ్వకూడదని,కష్టపడి శ్రమించి పంట పండించే కౌలు రైతులకు ఇవ్వాలని కోరారు.పల్లె శ్రీనివాస్ రైతు మాట్లాడుతూ 5 ఎకరాల భూమి కలిగిన రైతుకు రైతుబంధు ఇవ్వాలని,పరిశ్రమలు స్థాపించిన భూములకు రైతుబంధు ఇవ్వకూడదని, కష్టపడి పంట పండించే కౌలు రైతులకు ఇవ్వాలని కోరారు. అనంతరం జిల్లా సహకార అధికారి రామాంజనేయులు మాట్లాడుతూ సహకార సంఘం బలోపేతానికి రైతులందరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పొన్నమనేని బాలాజీ రావు, మాని టరింగ్ అధికారి సురేందర్ రెడ్డి, వ్యవసాయ అధికారి డేవిడ్, సీఈవో బూరుగు సంతోష్ తో పాటు పాలకమండ సభ్యులు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## క్రికెట్ అభిమానుల సంబరాలు



**ప్రజాపక్షం/చందుర్తి:** టీ 20 వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్లో సౌత్ ఆఫ్రికాపై భారత్ ఘన విజయాన్ని సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ చందుర్తి మండల కేంద్రంలో స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ తీసి సంబరాలు జరిపారు. మండల కేంద్రంలో ఆదివారం ప్రధాన బస్టాండ్ కూడలి వద్ద నుండి జాతీయ జెండాలతో జయహో భారత్ జయహో టీమ్ ఇండియా అంటూ యువకులు క్రీడాకారులు, గ్రామంలో ర్యాలీ నిర్వహించి దేశ భక్తి చాటుకున్నారు. బస్టాండ్ చౌరస్తాలో టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చందుర్తి స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ మహమ్మద్ అజీమ్ మాట్లాడుతూ విదేశీ గడ్డపై విశ్వవిజేతగా నిలిచిన భారత క్రికెట్ జట్టు చరిత్ర సృష్టించింది అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు ఎండీ జాకీర్, వెంకీ , యాకుబ్, కైర తిరుపతి, లింగం, పిట్టల బాబు, యువకులు హరి, రాంబాబు, సూర్య, సిరికొండ తిరుపతి, సిరి తో పాటు క్రీడాభిమానులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన దరఖాస్తుల పట్ల నిర్లక్ష్యం

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్:** కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ పథకాలు తెచ్చి ప్రతిష్టకంగా అమలు చేస్తున్నమన్నప్పటికీ,కంప్యూటర్ ఆపరేటర్లు చేసిన తప్పిదలకు మండల కార్యాలయల చుట్టూ తిరిగిన పథకాలు అమలు కావడం లేదు అనేది లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు.ఆన్లైన్ లోపం ఉందంటూ ప్రభుత్వం సైడ్ ఇస్తే తప్ప ఆ పథకాలు మీకు అమలు కావని తేల్చి చెప్తున్న మండలాధికారులు,గత ఎన్నికలలో ప్రజల సంక్షేమం కోసం మేనిఫెస్టోలో ఆరు గ్యారెంటీ పథకాలు ప్రవేశపెట్టడంతో ఆకర్షితులైన ప్రజలు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని ఆదరించి గెలిపించుకున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చినందుకు గాను ప్రజలకు ఉన్న అవసరాలు దుష్ట్య వారికి ఏ సంక్షేమ పథకాలు వస్తున్నాయి ఇంకా కావాల్సిన సంక్షేమ పథకలేమిటి వాటిని తెలుసుకొని అమలుపరిచేందుకు చేపట్టిన కార్యక్రమమే ప్రజా పాలన, నిర్మల్ జిల్లాలోని ఆయ మండల పరిషత్ కార్యాలయంలో ప్రజా పాలనలో ఇచ్చిన రిసిప్ట్న పరిశీలించేందుకు కౌంటర్లు ఏర్పాటు చేసింది.కానీ అధికారులు మాత్రం ప్రభుత్వం సైడ్ ఓపెన్ చేసేంత వరకు ప్రజాపాలన దరఖాస్తులో జరిగిన తప్పులను సరి చేయలేమని అంటు లబ్ధిదారులను తిరిగి పంపిస్తున్నారు.కానీ కంప్యూటర్ ఆపరేటర్ల నిర్లక్ష్యంతో ప్రజలు అందజేసిన డాటాను సక్రమంగా నమోదు చేయకపోవడంతో అర్హులైనప్పటికి సంక్షేమా పథకలు ఉచిత విద్యుత్తు 200 యూనిట్లు,500కే గ్యాస్ వంటివి రాక పోవడంతో తాము అర్హులైనప్పతటికీ ఎందుకు రాలేదో తెలుసుకోవడానికి మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లకు పొయ్యి ప్రజలు మాకు ఆ పథకాలు రాకపోవడానికి కారణం ఏమిటి అంటూ, దరఖాస్తుల పట్ల నిర్లక్ష్యం చేయడం వల్ల తమకు నష్టం జరుగుతుందంటున్నారు. కంప్యూటర్ ఆపరేటర్ల నిర్లక్ష్యంతో అనేకమంది ప్రజలు గతంలో ప్రజాపాలన దరఖాస్తులలో అన్ని కరెక్టగా ఉన్నప్పటికీ నిర్లక్ష్యం ఎక్కడ జరిగిందో అధికారులే బాధ్యత వహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**సంక్షేమ పథకాలపై పాలనాధికారి దృష్టి సారించాలి..**

ప్రజా పాలన వచ్చిన దరఖాస్తులను పరిష్కరించడంతో పాటు సంక్షేమ పథకాలు అమలుపై జిల్లా పాలనాధికారి దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.ప్రతి సోమవారం కలెక్టరేట్లో ఎందరో లబ్ధిదారులు దరఖాస్తులు చేసుకున్నప్పటికీ,పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్య ధోరణి వీడాలని,ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా ముందుకు వెళ్లాలని కోరుతున్నారు.

## ఘనంగా అంతర్జాతీయ ఖో ఖో దినోత్సవం



**ప్రజాపక్షం/సుల్తానాబాద్:** సుల్తానాబాద్ తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణంలోని ఖేలో ఇండియా ఖో ఖో సెంటర్ లో ఆదివారం అంతర్జాతీయ ఖో ఖో దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్ ను జాతీయ సీనియర్ ఖో ఖో క్రీడాకారుడు బైరగోని రవీందర్ గౌడ్ కట్ చేసి క్రీడాకారులకు అంతర్జాతీయ ఖోఖో దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సుల్తానాబాద్ ఖోఖో క్రీడకు పుట్టినిల్లు అని ఉమ్మడి కరీంనగర్ జిల్లా కు అంతర్జాతీయ ఖ్యాతిని తీసుకొచ్చిన ఘనత సుల్తానాబాదే దక్కిందన్నారు. 2036 లో భారత్ ఆతిథ్యమివ్వనున్న ఒలంపిక్స్ లో ఖోఖో క్రీడకు చోటు దక్కడం గర్వకారణం అన్నారు. ఈ వేడుకల్లో జాతీయ సీనియర్ ఖో ఖో క్రీడాకారులు సిలివేరి మహేందర్, ఎక్బాల్, ఫిజికల్ డైరెక్టర్ ప్రణయ్, పవన్‌తో పాటు క్రీడాకారులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మోటార్ సైకిల్ ఢీకొని ఒకరికి తీవ్ర గాయాలు



**ప్రజాపక్షం/శంకరపట్నం:** మండలంలోని ఆముదాలపల్లి గ్రామంలో ఆదివారం మోటార్ సైకిల్ ఢీకొని ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. రాజాపూర్ గ్రామానికి చెందిన తొట్ల రాజయ్య అనే వ్యక్తి ఆముదాలపల్లి వారసంతలో కూరగాయలు కొనుక్కుంటున్నాడు. ద్విచక్ర వాహనంపై కేశవపట్నం వైపు వెళ్తున్న వ్యక్తి ఢీకొట్టడంతో తీవ్ర గాయాలు కాగా 108 వాహనంలో హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు.

## కరీంనగర్‌లో ఘనంగా పెద్దమ్మ తల్లి బోనాల మహోత్సవం



**ప్రజాపక్షం/కరీంనగర్:** పట్టణ ముదిరాజ్ సంఘం ఆద్వర్యంలో నగరంలో ఆదివారం పెద్దమ్మ తల్లి బోనాల మహోత్సవం వైభవంగా జరిగింది. జాతరలో ముఖ్య అతిథిగా హాజరైన నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు, కార్పొరేటర్లు చొప్పరి జయశ్రీ, తోట రాములు, ఆకుల నర్మద నర్సయలు బోనమెత్తారు. మేయర్ సునీల్‌రావుకు ఆలయ అర్చకులు, ముదిరాజ్ సంఘం సభ్యులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. దేవుళ్లపురి, రాంచంద్రాపూర్ పెద్దమ్మతల్లి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఇంటికో బోనమెత్తిన మహిళలు, డప్పు చప్పుళ్లు , నృత్యాల మద్య ఊరేగిస్తూ పెద్దమ్మతల్లికి బోనం సమర్పించారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ నాయకులు చొప్పరి వేణు, పండుగ నాగరాజు, కుంభం అనిల్, కొలకాని నర్సయ్య, పిట్టల లింగయ్య తదితరులున్నారు.

## ప్రభుత్వ భూమిని అనర్హులకు అప్పనంగా పంచిపెట్టారు

**ప్రజాపక్షం/రాజన్నసిరిసిల్ల ప్రతినిధి:** బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత కేటీఆర్, కుటుంబం, సిరిసిల్ల నియోజకవర్గం లో! అనర్హులకు, అనుచరులకు ప్రభుత్వ భూమిని అప్పనంగా పంచి పెట్టాడని కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జి కే. కే మహేందర్ రెడ్డి ఆరోపించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కే.కే నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కే.కే మాట్లాడుతూ, నియోజకవర్గంలో ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన కేటీర్ ఉత్తరాలు రాస్తున్నారని, ఎంతసేపు ఆరోపించడం కాదని, సమస్యకు పరిస్కార మార్గాలు చూపాలని హితవుపలికారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ చొప్పదండి ప్రకాష్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వైద్య శివ ప్రసాద్, గడ్డంనర్సయ్య, టోనీ, బైరినేని రాము తదితరులు పాల్గొన్నారు.